ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.01.2026 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నిర్మాణంలో రైతుల పాత్ర ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు జరిగిన పొంగల్ వేడుకల్లో పేర్కొన్నారు.
2. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిదులు కేటాయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
3. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.
4. మత్స్య సంపద పై ఉపాధి కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

-----------------------

**REV-PM- PONGAL**

దేశ నిర్మాణంలో రైతుల పాత్ర ప్రశంసనీయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వారి కృషి ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ నివాసంలో నిర్వహించిన పొంగల్ వేడుకల్లో మోదీ ప్రసంగించారు. రైతులను సాధికారత కల్పించడానికి కేంద్రం కట్టుబడి ఉందని, ఈ దిశగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి చెప్పారు.

**S/B-Narendra Modi**

తమిళ సంస్కృతి మొత్తం మానవాళికి ఒక ఉమ్మడి వారసత్వమని ప్రధానమంత్రి అన్నారు. తమిళ సంస్కృతిలో రైతులను జీవితానికి పునాదిగా భావిస్తారని చెప్పారు.

**NSD**

--------------------------------

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దశాబ్ద కాలంగా.. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. 11వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసిందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం ద్వారా.. జవాబుదారీతనం, పారదర్శకత పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోందని మంత్రి అన్నారు. నిబంధనల ప్రకారం.. ప్రతి గ్రామ పంచాయతీలో.. ఈ నిధుల వినియోగం కోసం తప్పనిసరిగా ప్రత్యేక బ్యాంకు అకౌంట్ తెరవాలని, అలాగే - పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ - PFMS పోర్టల్.. లో నమోదు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తూ గ్రామ పంచాయతీలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పనకు చొరవతీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డ కోరారు.

**జీఎస్**

------------------------------

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ రోజు మరో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...

**...బైట్.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**పీటీసీ - మహబూబ్ నగర్**

------------------------

**పొన్నం ప్రభాకర్**

మత్స్య సంపద పై ఉపాధి కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు సిద్దిపేట జిల్లా శనిగరం చెరువులో రొయ్యపిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్య సంపద ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుందని అన్నారు. రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

**సిద్దిపేట - పీటీసీ**

------------------------

**ముఖ్యమంత్రి పర్యటన**

ఎల్లుండి నిర్మల్ లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ సూపరింటెండెంట్ జానకి షర్మిలకు సూచించారు.

**పిటిసి నిర్మల్**

----------------------

**అడ్లూరి లక్ష్మణ్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఈరోజు జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ...

**బైట్ అడ్లూరి లక్ష్మణ్**

**పీటీసీ - జగిత్యాల**

---------------------------

**మావోయిస్టుల లొంగుబాటు**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈ రోజు 29 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. గోగుండాలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ ఏర్పాటు చేసిన తర్వాత మావోయిస్టు కార్యకలాపాలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. లొంగిపోయిన వారంతా దర్భ, కేరళ పాల్ ఏరియా కమిటీలో చురుగ్గా వ్యవహరించిరన్నారు.

**డెస్క్**

-------------------------

**సింగరేణి - కార్మికులు**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకాన్ని అమలు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఈఎస్ఐ పరిధిలో చేర్చడం ఆనందంగా ఉందన్నారు.

**బైట్ - మద్దెల శ్రీనివాస్**

**పీటీసీ - పెద్దపల్లి**

---------------------------

**ఈసీఐ**

బెల్జియం అధికారిక పర్యటనలో భాగంగా భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ బృందం ప్రపంచ ప్రసిద్ధ కూ లూవెన్ యూనివర్సిటీ అధికారులతో పరస్పర చర్చలు నిర్వహించింది. ప్రజాస్వామ్య ప్రక్రియలు, ఎన్నికల నిర్వహణ విధానాలపై భారత్–బెల్జియం దేశాల మధ్య పోలికలు ప్రధాన అంశంగా ఈ భేటీ సాగింది. కూ లూవెన్ యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్ విభాగం డీన్, ప్రొఫెసర్లు బెల్జియం ఎన్నికల వ్యవస్థ, ఓటింగ్ విధానాలు, సంస్థాగత భద్రతా చర్యలు, ఆధునిక సవాళ్లపై భారత బృందానికి సమగ్రంగా వివరించారు. భారత ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న చర్యలు, పారదర్శకత, ఎన్నికల సమగ్రత పరిరక్షణ తదితర

అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి వివరించారు.

**డెస్క్**

------------------------------

**ముఖ్యమంత్రి మేడారం పర్యటన**

ములుగు జిల్లా మేడారంలో ఈ నెల 18, 19వ తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తోంది. 18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు మేడారం చేరుకుని రాత్రి బస చేసి, మరుసటి రోజు ఉదయం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో జరుగుతున్న ఆధునీకరణ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఈ రోజు పరిశీలించారు.

**పీటీసీ - ములుగు**

----------------------------

**బీజేపీ**

మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, నంబర్‌వన్‌గా నిలిచి సత్తా చాటుతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠి నిర్వహించారు. పొత్తుల కోసం ఎవరూ తమను సంప్రదించలేదని, గెలిచే వారికే టికెట్ ఇస్తామని, నిబద్ధత ఉన్న కార్యకర్తలకే తమ ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

**డెస్క్**

------------------------------------

**కైట్, స్వీట్ ఫెస్టివల్**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ఘనంగా జరుగుతోంది. సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పతంగుల పండుగకు సందర్శకులు భారీగా తరలి వస్తున్నారు. 19 దేశాల నుంచి సుమారు 40 మంది కైట్ ఫ్లైయర్స్ ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. వారు ఎగురవేస్తున్న వివిధ ఆకృతుల పతంగులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

**జీఎస్**

----------------------------